జగిత్యాల పట్టణంలో ముస్తాబైన మండపం

జగిత్యాల పట్టణంలో గణేశ్ ప్రతిమలను కొనుగోలు చేస్తున్న భక్తులు

వినాయక చవితికి సర్వం సిద్ధం

- నేడు కొలువుదీరనున్న గణనాథుడు
- నవరాత్రోత్సవాలు ప్రారంభం

జగిత్యాల, సెప్టెంబర్ 6 : గజాననుడిగా వినాయకుడిగా, గణపతిగా, ఏకదంతుడిగా, లంబోధరుడి ఇలా ఎన్నో పేర్లతో భక్తులతో పూజలందుకునేందుకు గణనాథుడు సిద్ధమవుతున్నాడు. భాద్రపద శుద్ధ చవితి స్వామి పుట్టిన రోజు కావడంతో వినాయక చవితి పర్వదినం లోక ప్రసిద్ధి చెందింది. ఈ రోజున ప్రతి ఇంట్లోనే కాకుండా ప్రతి వీధిలో గణేశుని ప్రతిమలను ప్రతిష్ఠించి 21 రకాలతో పత్రిలతో, పిండి వంటలతో గొప్పవేడుకగా చేసుకుంటారు. ఒక సామూహిక ఉత్సవంగా, కుల, మత, ప్రాంతీయ అతీతంగా మన దేశంలో జరుపుకొనే పెద్ద పండుగ, భాద్రపద శుక్ల చవితి నుంచి అనంత చతుర్థశి వరకు అంటే 9, 10, 11 రోజుల పాటు విశేష పూజలందుకుంటారు. పరమశివుడి, సతీ అయిన పార్వతీదేవి తన శరీరం నుంచి వెలువడిన నలుగుపిండి(మట్టి)తో బొమ్మను చేసి ప్రాణప్రతిష్ఠ చేసిన రూపమే వినాయకుడు. అప్పటి నుంచి వినాయకుడి ప్రతిమను ప్రతిష్ఠించి పూజించాలనే నియమం వచ్చింది.

ముస్తాబైన మండపాలు

జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ పట్టణాలతో పాటు గ్రామాల్లో పండుగ కోలాహలం నెలకొంది. మండపాలను విద్యుత్ లైట్లతో అందంగా ముస్తాబు చేశారు. సుమారు రెండు వేల గణేశ్ విగ్రహాలను జిల్లా నలుమూలలా ప్రతిష్ఠిస్తారు. జిల్లా కేంద్రంలో 800 విగ్రహాలను ప్రతిష్ఠించడానికి భక్తులు ఏర్పాట్లు చేసుకున్నారు.

మట్టి గణపతుల పంపిణీ

మారుతీనగర్: మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సుజాత

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 6: పట్టణంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తెమ్మ, రూరల్ ఎస్ఐ సదాకర్‌కు మట్టి గణపతులను అందజేశారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ, సిరికొండ రాజన్న, చింతకింది నరేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

ధర్మపురి, సెప్టెంబర్ 6: పట్టణంలో 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి గణపతులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాలుగేళ్లుగా మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా అందజేస్తున్నామన్నారు.

రాయికల్, సెప్టెంబర్ 6: మైతాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 40 మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ముక్కాల మోహన్ రెడ్డి, వేముల మధు, వేముగంటి గిరిధర్, కలవకోట కార్తీక్, అంతడుపుల గంగరాజం, సిద్దె గంగరాజం, రాపర్తి నర్సయ్య పాల్గొన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్ 6: లక్ష్మీదేవిపల్లిలోని ఎంపీయూపీఎస్‌లో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల, సెప్టెంబర్ 6: పట్టణంలో 15వ వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల-మధు దంపతులు మట్టి గణపతులను పంపిణీ చేశారు. పర్యావరణ హితం కోసం 200 మట్టి వినాయక ప్రతిమలతో పాటూ జ్యూట్ బ్యాగులను అందించినట్లు తెలిపారు.

మారుతీనగర్, సెప్టెంబర్ 6: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6: మండల కేంద్రంలో అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అలాగే, ఆదర్శ పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు రమేశ్, లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సత్యప్రసాద్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న తహసీల్దార్లు

చిత్తశుద్ధితో పని చేయాలి

జగిత్యాల, సెప్టెంబర్ 6: తహసీల్దార్‌గా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. జిల్లాలో తహసీల్దార్లుగా ఉద్యోగోన్నతులు పొందిన వారు శుక్రవారం కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రాంబాబు, ఏవో పుష్పాల హన్మంత్ రావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీల్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, కార్యదర్శి నాగేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా కోశాధికారి చెలుకల కృష్ణ, ట్రెసా మాజీ అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మారుతీనగర్, సెప్టెంబర్ 6: పట్టణానికి చెందిన అర్చకుడు చంద్రశేఖర్ శర్మ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం శ్రీ గురుదత్త బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో చంద్రశేఖర్ శర్మ కూతురు చిన్మయి ఉన్నత చదువు కోసం రూ.10వేలు అందజేశారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు నారంబట్ల హరిప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షుడు దోమకొండ సత్యకృష్ణ ప్రసాద్ శర్మ, కోశాధికారి మునుగోటి రవికుమార్‌శర్మ, కార్యదర్శి మేడిపల్లి మోహనకృష్ణశర్మ తదితరులున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

రాయికల్, సెప్టెంబరు 6: మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం రాయికల్ పోలీసులు పట్టుకున్నారు. నిర్మల్ పట్టణానికి చెందిన షేక్ అల్మాస్, షేక్ హైదర్ మహీంద్ర బొలెరో వాహనంలో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుకున్న వాహనంతో పాటు 30 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

లక్ష్మీదేవిపల్లిలో జ్వరసర్వే

సారంగాపూర్, సెప్టెంబర్ 6: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో శుక్రవారం మండల వైద్యాధికారి శివకుమారి, వైద్య సిబ్బంది పర్యటించి జ్వర సర్వే చేపట్టారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కుద్దుస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల కార్యవర్గం

వెల్గటూర్, సెప్టెంబర్ 6: వెల్గటూర్, ఎండపెల్లి మండలాల్లో శుక్రవారం పీఆర్టీయూ టీఎస్ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా సీహెచ్ నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా త్రిబువన్ దుగ్గె, మహిళా కార్యదర్శిగా జమున ఎన్నికయ్యారు. అలాగే, ఎండపెల్లి మండలాధ్యక్షుడిగా నిమ్మ రవి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ప్రశాంత్, కార్యదర్శిగా తిరుపతి, మహిళా కార్యదర్శిగా వనితలతను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్ రెడ్డి, ఆనందరావు తెలిపారు.

వైద్య శిబిరాలు

పెగడపల్లి, సెప్టెంబర్ 6: పెగడపల్లి మండలం ఐతుపల్లి, దోమలకుంట, ల్యాగలమర్రి గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి నరేశ్ తెలిపారు. గ్రామస్తులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వైద్యులు అనూష, శ్రీలక్ష్మి, రాకేశ్, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి, వైద్య సిబ్బంది శ్రీకాంత్‌రెడ్డి, శోభారాణి, సాన్య, జయశీల, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 6: ఆర్బీఐ 90వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని డిగ్రీ విద్యార్థులకు నిర్వహించే క్విజ్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో 25 ఏళ్ల లోపు వయసు ఉండి, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు వెబ్‌సైట్ www.rbi90quiz.inలో చూడాలని తెలిపారు. లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ మధుసూదన్, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు వెంకటేశ్, శ్రీనివాస్, వనజ, విజయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రతిరోజూ కళాశాలకు పంపించండి

సారంగాపూర్, సెప్టెంబర్6: క్రమం తప్పకుండా ప్రతిరోజూ కళాశాలకు పంపించండి అంటూ అధ్యాపకులు ఇంటింటికెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి ప్రతి రోజు కళాశాలకు వచ్చేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. క్రమం తప్పకుండా కళాశాలకు పంపిస్తూ.. వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, అధ్యాపకులు రాజేందర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

విగ్రహాల తరలింపుతో రాకపోకలకు అంతరాయం

కోరుట్ల, సెప్టెంబర్ 6: కోరుట్లలోని గణేశ్ విగ్రహాల తయారీ కేంద్రాల నుంచి పట్టణ, పరిసర గ్రామాలకు చెందిన మండపాల నిర్వాహకులు తాము కొనుగోలు చేసిన భారీ విగ్రహాలను ట్రాక్టర్ల ద్వారా తరలించేందుకు శుక్రవారం పెద్ద సంఖ్యలో పట్టణానికి వచ్చారు. దీంతో పట్టణ శివారులోని ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ నుంచి కార్గిల్ చౌక్ వరకు జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల, సెప్టెంబర్ 6: జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ విద్యార్థులు సెమ్స్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ చూపారు. మ్యాథ్స్ ఒలింపియాడ్ విభాగంలో ఎం వేదసాయి, ఆర్ విశ్వతేజ స్టేట్ 2వ ర్యాంక్, సైన్స్ ఒలింపియాడ్ విభాగంలో ఆర్ విశ్వతేజ స్టేట్ 2వ ర్యాంక్ సాధించి, రూ. 2500 నగదు బహుమతితో పాటు ప్రావీణ్య పురస్కార్ అవార్డుకు ఎంపికయ్యారు. వీరితో పాటు అవినాష్ స్టేట్ 4వ, హర్షిత స్టేట్ 5వ, ఎం కీర్తన, ఏఅక్షిత్ రెడ్డి స్టేట్ 6వ ర్యాంక్, విరాట్ సిద్ధి స్టేట్ 6వ ర్యాంక్‌లు సాధించినట్లు ప్రిన్సిపాల్ రజితా రావు తెలిపారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనికరావు అభినందించారు.

రైతులకు రుణాలు అందజేత

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 6: జగిత్యాల, కల్లెడ, సారంగాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రుణమాఫీ పొందిన రైతులకు శుక్రవారం జిల్లా సహకార అధికారి సీహెచ్ మనోహర్ కుమార్ రూ. 50 లక్షల విలువైన రుణాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘాల అధ్యక్షులు పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి, సందీప్ రావు, ఏలేటి నర్సింహారెడ్డి, డీసీసీ బ్యాంక్ మేనేజర్ మెయిజ్‌పాషా, సూపర్‌వైజర్ రాకేశ్, కార్యదర్శి గాజెంగి వేణు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 6: జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల కేజీబీవీలో శుక్రవారం విద్యార్థులకు జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి ముస్కు జైపాల్ రెడ్డి వైద్యపరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 6: మండలంలోని కల్లెడ గీత కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్ల గంగన్న, ఉపాధ్యక్షుడిగా నేరెల్ల గంగాధర్, క్యాషియర్‌గా మూల గంగరాజం, సభ్యులుగా పొన్నం శ్రీనివాస్, అనుపురం శంకరయ్య, పెరుమండ్ల బుచ్చయ్య, తాళ్ల సత్తన్న, గంగన్న, తాళ్ల మల్లేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 6: మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి లక్ష్మారెడ్డి గుండెపోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ దూమాల తిరుపతి, నాయకులు గడ్డం గంగారెడ్డి, పులిసెట్టి శ్రీనివాస్, మహిపాల్, విజయ్, బుచ్చిరెడ్డి, రాజేశం, రాములు, మహేందర్, రాజేందర్ తదితరులున్నారు.

ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 6: జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో వరుణ్ మోటార్స్‌లో ఉద్యోగాల కోసం సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ ఆపై చదివిన వారు అర్హులన్నారు. ఎంపికైన వారు జగిత్యాల, కరీంనగర్‌లో పని చేయాల్సి ఉంటుందన్నారు. వేతనం నెలకు రూ. 8 వేల నుంచి రూ. 15 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

మట్టి గణపతుల తయారీపై వర్క్‌షాప్

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 6: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం, క్లైమేట్‌చేంజ్ స్మార్ట్‌గ్రీన్ క్యాంపస్ క్లబ్, ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల తయారీ విధానంపై కార్యశాల నిర్వహించారు. కార్యశాల కో-ఆర్డినేటర్ జీవీఆర్ సాయిమధుకర్ మాట్లాడుతూ, మట్టితో తయారు చేసిన గణపతులను ప్రతిష్ఠించి, పూజించాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అరిగెల అశోక్, అధ్యాపకులు రాజు, కొక్కుల సురేందర్, గోవర్ధన్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 6: జగిత్యాల విశ్వహిందూపరిషత్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని శ్రీమాన్ నంబి వేణగోపాలాచార్య కౌశిక ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

విప్‌ను కలిసిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

ధర్మపురి, సెప్టెంబర్ 6: ధర్మపురి మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు, నాయకులు, తదితరులున్నారు.

దుస్తుల మార్పిడి గదులకు మరమ్మతులు

ధర్మపురి, సెప్టెంబర్ 6: ధర్మపురి క్షేత్రంలోని గోదావరి ఘాట్లపై ఏర్పాటు చేసిన దుస్తులమార్పిడి గదులకు దేవస్థానం ఈవో శ్రీనివాస్ శుక్రవారం మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు క్రీడలపై దృష్టిసారించాలి

సారంగాపూర్, సెప్టెంబర్ 6: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎస్ఐ కుమారస్వామి, మండల విద్యాధికారి భీమయ్య సూచించారు. బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. బాలికలకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ కుమార స్వామి, మండల విద్యాధికారి భీమయ్య మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడిన వారు కుంగి పోకుండా మళ్లి నూతనోత్సహంతో ఆడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగనబట్ల నర్సింహామూర్తి, భాస్కర్ రెడ్డి, సత్యరాజ్, నాగభూషణం, నరేందర్, మారుతి, పీడీలు లక్ష్మణ్, మంజుల, రవీందర్, మహేశ్, మనోహర్, నరేశ్, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసతులు కల్పించాలి

సారంగాపూర్, సెప్టెంబర్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయి వసతులు కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు. మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యులు పత్తెం వెంకటేశ్వర్లు, శ్రవణ్‌కుమార్, జకిలేటి శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony Near Kamineni Hospital, LB Nagar Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to hrsribalajiads@gmail.com

PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

ITI ADMISSIONS
★Courses: Electrician, Diesel Mechanic, Sadhu Venkatreddy I.T.I, Yellareddypeta, Sircilla. Cell: 9848184026, 8341770025.
NTK-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
FOR SALE
EDUCATION
TO-LET
HEALTH CARE
REAL ESTATE
AUTO MOBILES
BUSINESS OFFER
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 191, 9182 777 189

నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

సారంగాపూర్, సెప్టెంబర్ 6: గణేశ్ నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సారంగాపూర్, బీర్‌పూర్ ఎస్ఐలు దత్తాద్రి, కుమారస్వామి సూచించారు. సారంగాపూర్, బీర్‌పూర్ పోలీస్ స్టేషన్ల ఆవరణలో శుక్రవారం వారు గణేశ్ మండపాల నిర్వాహకులు, డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. సమావేశాల్లో బీర్‌పూర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, నాయకులు పాంపర్తి రంజిత్‌కుమార్, నాయకులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

మెట్పల్లి, సెప్టెంబర్ 6: ఇంటితో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ మోహన్ సూచించారు. పట్టణంలోని 13, 25వ వార్డుల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. కుండీలు, టైర్లు, తదితర పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. అనంతరం రేగుంటలో మొక్కలు నాటారు. మున్సిపల్ సిబ్బంది రత్నాకర్, ముజీబ్ తదితరులున్నారు.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 6: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చిమొక్కలను తొలగించారు. చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంఘాల భవనాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

కొడిమ్యాల, సెప్టెంబర్ 6: మండలంలోని హిమ్మత్‌రావుపేటలో జడ్పీ నిధులతో నిర్మించిన కుల సంఘాల భవనాలను, నల్లగొండ గ్రామంలో వేసిన పైపులైన్‌ను, నమిలకొండ ప్రభుత్వ పాఠశాలను అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. నమిలకొండ ప్రభుత్వ పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎంపీవో వాసవి, పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు

కొడిమ్యాల, సెప్టెంబర్ 6: తహసీల్దార్ విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పూడూర్‌లో శుక్రవారం విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ రాజమణిని అప్పారావుపేటకు చెందిన ఐత శ్రీనివాస్, ఐత గణేశ్ తమ భూమిని సర్వే చేయించాలని ఉద్దేశ పూర్వకంగా విధులు నిర్వహించుకోకుండా పురుగుల మందు డబ్బాతో విధులకు ఆటంకం కలిగించినట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

మేడిపల్లి, సెప్టెంబర్ 6: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు ఎండీ సయీద్‌పాషాను భీమారం మండలం మన్నెగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, లక్ష్మీనారాయణ, శశాంక్, బాలకిషన్, చంద్రశేఖర్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మేడిపల్లి, సెప్టెంబర్ 6: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. డాక్టర్ రమ, ఏఎంవో సత్యనారాయణ, సీహెచ్‌వో దీవెన, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీతారామస్వామి ఆలయానికి విరాళం

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 6: ధర్మారం గ్రామంలో నిర్మించిన సీతారామస్వామి ఆలయానికి గ్రామానికి చెందిన భూపెల్లి గంగారాం-జల దంపతులు రూ.50,116 శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దోడ రంజిత్ రెడ్డి, వేల్పుల అంజన్న, రాసముల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే ప్